www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## అనుబంధ సంచిక

సోమవారం 6, మే 2024 పేజీలు : 4



ఉరుములు, మెరుపులతో..

# వర్షం బీభత్సం

- మామిడి రైతులకు అపార నష్టం
- పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..
- మంత్రి పొన్నం దృష్టికి తీసుకువెళ్తామని హామీ

హనుమకొండ/భీమదేవరపల్లి/ (అక్షరం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉరుములు, మెరువులు, ఈదురుగాలులతో రాళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రం కురిసిన గాలివానకు ములుకనూరు, కొత్తకొండ రహదారిపై పలుచోట్ల భారీ చెట్లు విరిగిపడ్డాయి. మండలంలోని ముత్తారం, హవల్దార్ పల్లి, గొల్లపల్లి, ముస్తాఫాపూర్, కొత్తకొండ తదితర గ్రామాల్లో రాళ్ల వర్షానికి ఇండ్లు, మామిడి రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. గొల్లపల్లి, ముత్తారం గ్రామాల్లో నివాస గృహాల పై కప్పులు ధ్వంసం కాగా మామిడి కాయలు నేలరాలాయి. కాగా కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, నాయకులు చంద్రశేఖర్ గుప్తా, గజ్జెల రమేష్, నేతుల మోహన్ నష్టపోయిన రైతుల పంటలు పరిశీలించారు. ప్రజల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.



# బిజెపి గెలిస్తే.. దేశాన్ని అమ్మేస్తారు..

- రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ ఇన్చార్జి కొండా సురేఖ
- మెదక్ లో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం
- హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, మల్కాజ్గిరిలి లిమాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్...

**మెదక్ బ్యూరో, మే05(అక్షరం న్యూస్):** బిజెపి అధికారంలోకి వస్తే దేశాన్ని అమ్మడం ఖాయమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. ఇప్పటికే ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్న ప్రధాని మోదీ ఈ ఎన్నికలలో మతం పేరుతో మన ముందుకు వస్తున్నారని తెలిపారు. దేశాభివృద్ధి, పేదల గురించి బిజెపి సర్కారు ఏనాడు ఆలోచించింది లేదన్నారు. ఇలాంటి తరుణంలో ఈ ఎన్నికలలో బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు ఎందుకు ఓటు వేయకూడదో ? అన్న విషయాలను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు సూచించారు. శనివారం శ్రీవెంకటేశ్వర గార్డెన్స్ లో మెదక్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం గూడూరు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి మంత్రివర్యులు కొండా సురేఖ, మిగతా2 లో..

## ఇవిఎం, వివిప్యాట్ల కమీషనింగ్ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్



ఖమ్మం /తల్లాడ మే 5 (అక్షరంన్యూస్): వైరా సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో చేపడుతున్న వైరా సెగ్మెంట్ ఇవిఎం, వివిప్యాట్ల కమీషనింగ్ ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ల కనెక్షన్లపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. కమీషనింగ్ ప్రక్రియలో చేయాల్సిన, చేయకూడని మిగతా2 లో..

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే

# అబద్దాలను ఆమోదించినట్లే..!

- దేవుళ్ళ మీద ఒట్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నారు
- కాంగ్రెస్ వచ్చాక అన్ని పథకాలు.. గోవిందా..!
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు


2లో..

## గంగారం మండలంలో

# మంత్రి సీతక్క పర్యటన

**మహబూబాబాద్ జిల్లా గంగారం మే5(అక్షరం న్యూస్)ద:** గంగారం మండలం లోని మహబూబాబాద్ పార్లమెంటరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ మాజీ కేంద్ర మంత్రివర్యులు వారి గెలుపు కొరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రివర్యులు వారి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9 గం లకు గంగారం మండలం తిరుమలగండి నుండి భారీ బైక్ ర్యాలీ తో సీతక్క గ్రామ గ్రామాన రథంపై ప్రసంగిస్తూ భారీ ర్యాలీగా గంగారం మండల కేంద్రం నుండి జంగాలపల్లి తిరిగి పెద్దఎల్లపురం గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు భోజనాలు కలవు అనంతరం మర్రిగూడం మిగతా2 లో..



# బిజెపి గెలిస్తే.. దేశాన్ని అమ్మేస్తారు..





(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ.. పదేళ్లుగా బిజెపి, టిఆర్ఎస్ పాలకులు చేసింది ఏమీ లేదని విమర్శించారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఒక్క రూపాయి పని చేశాడో ప్రశ్నించాలని చూపాలని కార్యకర్తలకు సూచించారు. బిజెపిలో ఓడిపోయిన వారికే ఎంపీ టికెట్లు ఇచ్చారని, ఎమ్మెల్యేగా ఓడిపోయిన వ్యక్తులకు ఎంపీగా పనిచేస్తారా? అని ప్రశ్నించారు. ఆయా విషయాలన్నింటి ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ మెదక్ ప్రాంతానికి ఎన్నో పరిశ్రమలను తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అమలవుతున్న గ్యారెంటీ పథకాలతో పేద వర్గాల అందరికీ మేలు జరిగిందన్నారు. మత రాజకీయాలతో మన ముందుకు వస్తున్న బిజెపిని గనుక గెలిపిస్తే ఈసారి దేశాన్ని అమ్ముకుంటారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే బీసీ బిడ్డ అయిన నీలం మధును గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

**ఇందిరమ్మ రాజ్యం రావాలి..ఎంపీ అభ్యర్థి నీలం మధు..**

ఈ దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకునే రోజులొచ్చాయని ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు, భూములు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఇచ్చిన భూములను బీఆర్ఎస్ గుంజుకున్నది. ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. తనను ఎంపీగా గెలిపిస్తే, నియోజకవర్గానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుచేసి పార్లమెంటు పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**నీలం మధును గెలిపించుకోవాలి మైనంపల్లి హనుమంతరావు..**

ఎంపీ అభ్యర్థి బీసీ యువ నేత నీలం మధును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ను చింతమడకకు, హరీష్ రావు ను తోటపల్లికి, కేటీఆర్ ను అమెరికాకు పంపడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఎంపీపీ పండరి గౌడ్, చౌదరి శ్రీనివాస్, గోవింద నాయక్, ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు లింగం, జీవన్, నాయకులు గంగారెడ్డి గంగారెడ్డి, మధు, రమేష్ రెడ్డి, హైమద్, మహేందర్ రెడ్డి, అరుణ, సులోచన, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలపై మోడీ దుష్ప్రచారం మానుకోవాలి...

**- ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ డిమాండ్**
**- కామారెడ్డి ప్రెస్ క్లబ్ సమావేశంలో నేతలు**

**మెదక్ బ్యూరో, కామారెడ్డి, మే05(అక్షరం న్యూస్):** మైనార్టీల పై పిఎం మోడి చేస్తున్న దుష్ ప్రచారం మానుకోవాలని అవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్పేర్కొన్నారు. అధివారం కామారెడ్డి లో ఆవాజ్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ మాట్లాడుతూ దేశంలో మైనారిటీలు పే%తీ%దరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వెనుకబాటుతనం వంటి సమస్యలతో సతమతమవుతున్నారు. ఇవేవీ పట్టించుకోకుండా, వాస్తవాలను మరుగుపరిచి బిజెపి మైనారిటీలపై అబద్ధాలతో, అసత్యాలతో విషప్రచారం చేస్తున్నది. లౌకిక వాదాన్ని, మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో లౌకిక, ప్రజాస్వామ్య విలువలు ప్రచారం చేస్తూ, మత సామరస్యం, మైనారిటీల రాజ్యాంగ బద్ద హక్కుల కోసం ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పని చేస్తున్నది. మైనారిటీలను పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వెనుకబాటుతనం నుండి బయటికి తీసుకురావడానికి ఏంతో కృషి చేస్తున్నది. విద్య, ఉపాధి శిక్షణ వంటి కార్యక్రమాలపై కేంద్రీకరించి పనిచేస్తున్నది. ముస్లిం మహిళలకు మెహందీ డిజైనింగ్, బ్యూటీషియన్ శిక్షణ, టైలరింగ్ శిక్షణ, కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నాం. మురికి వాడలలో




నివశించే పేద ముస్లిం పిల్లలలో డ్రాపౌట్స్ ను గుర్తించి వారికి 6,7,8 తరగతులలో శిక్షణ ఇచ్చి తిరిగి వారిని రెగ్యులర్ స్కూల్లో చేర్పిస్తున్నాము. ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సహాయం చేయడం, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నాం. కామారెడ్డి జిల్లాలో ఈ కృషిని విస్తరించడానికి జిల్లా కమిటీ ఏర్పాటు చేయడానికి . ఈరోజు సమావేశానికి ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు లిఈరోజు ఆవాజ్ కామారెడ్డి జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కన్వీనర్ గా మాక్సుద్ ఆలీ కో కన్వీనర్ గా ఖలీల్, కమిటీ సభ్యులు గా ఫీర్దోజ్,గౌస్,ఖలీం, మహబుబ్,ఆస్లాం,హైమద్, మహ్మద్ సజాదూళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఊబిలో కూరుకుపోయిన బిజెపి

**- ఏఐటీయూసీ రూపొందించిన బుక్కు ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి.**

**నాగర్ కర్నూల్ మే 5(అక్షరం న్యూస్):** ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ రూపొందించిన అవినీతి లో కూరుకుపోయిన బిజెపి అనే బుక్కు ను ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఆదివారం తన నివాసంలో ఆవిష్కరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారులకు వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేసామని చెప్పిన మోడీ సర్కార్ ఉద్యోగుల భర్తీ ఏమైంది అని ప్రశ్నించారు, విదేశాల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి జన్ దన్ ఖాతా లో క్కొక్కరికి 15 లక్షల చొప్పున వేస్తామని చెప్పిన మోడీ సర్కార్ నల్లధనం ఎటు పోయిందో ఇంతవరకు జాడ లేదని ఆయన విమర్శించారు బిజెపి మోడీ ప్రభుత్వం



కార్పొరేట్ సంస్థలు కనుసన్నల్లో నడుస్తు పీకల్లోతు అవినీతిలో కూరుకు పోయిందని ఆయన అన్నారు . పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి బిజెపి ఎన్ డి ఏ కూటమి కి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను తొలగించి వాటి స్థానంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికుల భవిష్యత్తు అందకారం కానున్నందని రోజురోజుకు కార్మిక హక్కులు దిగజారి పోతున్నాయని ఆయన ఆవేదనన వ్యక్తం చేశారు. మే డే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్ లకు రద్దు చేయడానికి పోరాటాలకు సిద్ధం కావాలి అని ఆయన అన్నారు దేశంలో ఇండియా కూటమి బలపర్చిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కార్మిక లోకానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, ఆలేరు గ్రామ కాంగ్రెస్ ఎంపీటీసీ జింకల ఈశ్వరయ్య, ఎఐటియుసి హమాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశమోని ఆంజనేయులు, నాయకులు డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మండలంలో మంత్రి సీతక్క పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మీదగా అక్క ప్రచారం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులకు విన్నపం యొక్క బైక్ ర్యాలీ సభ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చాలా ముఖ్యమైన సభ కావున భారీ మొత్తంలో కార్యకర్తలు హాజరు కాగలరని కోరారు.

## ఇవిఎం, వివిప్యాట్ల కమీషనింగ్ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)



పనుల విషయమై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. కమీషనింగ్ కి హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులను కమీషనింగ్ ప్రక్రియను గమనించాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి, కమీషనింగ్ హాల్ వరకు సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ ఆయన సామాగ్రిని పరిశీలించారు. అడ్రెస్ ట్యాగ్ నెంబరింగ్ చెక్ చేసుకోవాలన్నారు. పేపర్ సీల్లు సరిచూసుకోవాలన్నారు. సోమవారం లోగా కమీషనింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వైరా సహాయ రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అబద్దాలను ఆమోదించినట్లే..!



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 05 (అక్షరం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఆదివారం భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అబద్దాలేనని, హామీలు అమలు చేయాలని కేసీఆర్ కోరితే ముఖ్యమంత్రి దుర్భాషలాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ కు ఓటేస్తే అబద్దాలను ఆమోదించినట్టవుతుందని, బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. రైతు బంధు ఆలస్యం చేసినందుకు అందరికి క్షమాపణ చెప్పాలని, రైతు బంధు దుక్కి దున్నాడానికి, కలుపు తీయడానికి ఇవ్వాలని, సిగ్గు లేకుండా కళ్ళల్లో వడ్లు పోయినక ఇస్తారా? సిగ్గు లేకుండా.. అంటూ హరీష్ రావు వ్యాఖ్యానించారు. అప్పుడేమో ప్రమిసరి నోట్లు, ఇప్పుడేమో బాండ్ పేపర్లు, ఇక ఇప్పుడేమో దేవుండ్ల మీద ఓట్లు.. అంటూ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ పేగులు తీసి మెడలో వేసుకుంటామని అంటున్నారని, మాజీ ముఖ్యమంత్రిని పట్టుకొని ఇలాగేనా మాట్లాడేది, కాంగ్రెస్ ప్రభుత్వం రివర్స్ గేర్‌లో నడుస్తోందని, రైతు బంధు గోవిందా, కల్యాణ లక్ష్మీ గోవిందా, తులం బంగారం గోవిందా, కేసీఆర్ కిట్టు గోవిందా..గోవిందా....గో..విందా అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు తప్ప ప్రజలకు చేసేది ఏం లేదని హరీష్ రావు విమర్శలు చేశారు. కరీంనగర్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, ఎంపీటీసీలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ గెలుపుకై 29,30 వార్డుల్లో విస్తృత ప్రచారం

**- కూసన సంధ్య ,వాసు దంపతులు మరియు కనుకుంట్ల శ్రీను,పార్వతి ఆధ్వర్యంలో ప్రచార ఏర్పాట్లు**






**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.05 /అక్షరం న్యూస్:** కొత్తగూడెం పట్టణ మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు సన్యాసి బస్తి ,30వ వార్డు మధురబస్తీలలో కూసన సంధ్య ,వాసు దంపతులు మరియు కనుకుంట్ల శ్రీను, కనుకుంట్ల పార్వతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించేందుకు నాయకులు ,కార్యకర్తలు కదం తొక్కాలన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని , ఖమ్మం జిల్లా నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి నామ ను పార్లమెంట్ కు పంపాలని ,నామ ఎన్నికల గుర్తు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కార్మికులు యధావిధిగా విధుల్లోకి హాజరు కావాలి

**-యజమాన్యం ఇచ్చిన షిఫ్ట్ టైమింగ్లను పూర్తిగా వ్యతిరేకిస్తున్న ఐ ఎన్ టి యు సి**
**- ఆర్జి-3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 05 అక్షరం న్యూస్:** యాజమాన్యం ఇచ్చిన షిఫ్ట్ టైమింగ్ ను పూర్తిగా ఐఎన్టియుసి వ్యతిరేకిస్తుందని కార్మికులు యధావిధిగా విధుల్లోకి హాజరుకావాలని ఆర్జి-3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రామగిరి మండలం సెంటినారి కాలనీలోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ షిఫ్ట్ టైమింగ్ విషయంలో మేము కార్మికుల పక్షాన ఎండ తీవ్రంగా ఉందని ఐడిల్ రన్ లో డంపర్లలో ఏసీలు కూడా పనిచేయడం లేదు అని, వర్క్ షాప్ లో యంత్రాల మీద పనిచేసే పరిస్థితి లేదని, రెస్ట్ షెల్టర్లలో లో కూడా ఉండే పరిస్థితి లేదని, కాబట్టి ఉదయం షిఫ్ట్ 7గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు, రెండవ షిఫ్ట్ 4 గంటల నుండి 11 గంటల వరకు ఉండాలని మాత్రమే కోరడం జరిగింది, కానీ ఏజమాన్యం ఇచ్చినటువంటి ఈ షిఫ్ట్ టైమింగును ఐ ఎన్ టి యు సి పక్షాన పూర్తిగా వ్యతిరేకిస్తా ఉన్నాం, కాబట్టి కార్మిక సోదరులు గమనించాలి యజమాన్యంతోని మాట్లాడుతామని తెలియజేస్తా ఉన్న, నేడు ఎదవదిగా విధులలోకి రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు గడ్డం తిరుపతి, బ్రాంచ్ సెక్రెటరీ ఎన్ శ్రీనివాసరావు,పిట్ కార్యదర్శులు ఓసిపి -1 వెంకట్ స్వామి, ఈ సదానందం ఓసిపి-2 ఆర్ మనోహర్, కే నరసింహ చారి, కార్యదర్శి డి మంగయ్య ఏ ఎల్ పి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సర్వనాయక్, బత్తుల రమేష్, మహమ్మద్ రఫీ, సిహెచ్ శ్రీనివాస్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నామ అంటే ఖమ్మం.. ఖమ్మం అంటే నామ...




**- నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ నామ తనయుడు నామ భవ్య తేజ , మన్షో దంపతులు ఎన్నికల ప్రచారం...**

**ఖమ్మం/ తల్లాడ మే 5 (అక్షరంన్యూస్):** బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు విజయాన్ని కాంక్షిస్తూ నామ తనయుడుభవ్య తేజ , మన్షో దంపతులు ఆదివారం రాత్రి ఖమ్మం నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యమైన మంచి స్పందన లభించింది .ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి గడప తలుపు తట్టి నామ నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. తెలంగాణ ప్రయోజనాలు నెరవే రావాలంటే నామ నాగేశ్వరరావు ను మంచి మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు ఓటర్లను కోరగా మంచి స్పందన లభించిందని వారు తెలిపారు ఎక్కడికెళ్లినా ప్రజలు మంచిగా ఆప్యాయంగా పలకరించి స్వాగతం పలికి ఆదరించారని, అభివృద్ధి ప్రదాత నామ కు ఓటు వేస్తామని గట్టిగా చెప్పారని తెలిపారు. నామ అంటే ఖమ్మం అని, ఖమ్మం అంటే నామ అని ప్రజలు అంటున్నారని , ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నామ నాగేశ్వరరావు ను అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ప్రజల నుంచి భరోసా లభిస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నామ నాగేశ్వరరావు తనయుడు నామ భవ్య తేజ దంపతులతో పాటు మానస్, రమాదేవి, పగడాల రవి , 49వ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షేట్కార్ గెలుపుతోనే గ్రామాలకు మహర్దాషాలు




**- రాజు పటేల్**

**మద్నూర్ / మే 05-(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు కోసం గ్రామ గ్రామాన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియ జేస్తూ ప్రచారం మమ్మరం చేయడం జరిగింది. డో%శీ%గ్లీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ క్రియశీల సభ్యులతో ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఆదివారం రోజున ధోతి, మల్లాపూర్ , మారేపల్లి, లక్ష్మపూర్ గ్రామాలలో వాడ వాడ కు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గతంలో ఎంపీ గా ఉన్నపుడు సురేష్ షేట్కార్ చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసి హస్తం (చెయ్యి) గుర్తుకు ఓటు వేయాలని కోరడం జరుగుతుంది. గ్రామాలలో ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి మంచి సానుకూల స్పందన రావడం జరుగుతుంది. గ్రామ ప్రజలు కూడా కాంగ్రెస్ కు ఓటు వేసి సురేష్ షేట్కార్ కు మద్దతు పలుకడం జరుగుతుందని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు పటేల్ మాట్లాడుతూ జహిరాబాద్ ఎంపీ సిటు సురేష్ షేట్కార్ అన్ని వర్గాల ప్రజల యొక్క ఆశీర్వాదం తో గెలుపు ఖాయం అని తెలిపారు. గ్రామాలలో ప్రజలు బీజేపీ, బి. ఆర్. ఎస్. నాయకుల యొక్క మోసపూరిత మాటలను ఎవరు కూడా నమ్మరని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు లబ్ధిచేకూర్చుడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ గ్రామంలో కూడా పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రజల అపారమైన నమ్మకం అని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నప్పుడు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల తో పాటు కుటుంబ పోషణ కొరకు వ్యవసాయా భూ పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. రాబోయే మే 13న ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్నటువంటి వారు కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి సురేష్ షేట్కార్ విజయంలో భాగస్వామ్యం కావడం జరుగుతుందని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ క్రియశిలా నాయకులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 9 గంటల వరకు గ్రామాలలో ప్రచార భాగంగా ప్రజలకు అవగానా కల్పించి సురేష్ షేట్కార్ విజయం కు బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఎన్నిక ప్రచార భాగంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజు పటేల్ (కుర్లా), పరమేష్ పటేల్, శివాజీ పటేల్, పూరషోత్తం పటేల్, గజు దేశాయి, సంగ్రాం పటేల్, శివరాజ్ పటేల్, ఎంపీటీసి బాలాజీ పటేల్, శ్రీకాంత్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి జెడ్పీ స్కూల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న పోలీసులు

**జ్యోతి నగర్ మే 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం . గోదావరిఖని . ఏసిపి ఎం రమేష్ , రామగుండం సీఐ జి.అజయ్ బాబు రామగుండం సర్కిల్ పరిధిలోని ఎన్టిపిసి ఎస్ఐ టి.ఉదయ్ కిరణ్ , రామగుండం ఎస్ఐ ఎస్ సతీష్, అంతర్గాం ఎస్ఐ బి.వెంకటస్వామిలు ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపి గారు మాట్లాడుతూ ఎన్నికలలో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది అందరూ కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా సూచించినారు.



# పే బ్యాక్ టు సొసైటీ దళితరత్న వేణుగోపాల్ కుటుంబానికి అండగా ఉంటాం...





**- కార్పొరేటర్ బి.జి క్లైమెంట్..**
**- జంగం లక్ష్మణరావు,చిలకబత్తిని కనకయ్య మనో ధైర్యం కలిగి వుండాలి..**
**- యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు కందుల.ఉపేందర్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గుళ్లగట్టు.ఎల్లయ్య**

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలోని రాజకుమారి తల్లి పిల్లల హాస్పటల్ నందు శస్త్ర చికిత్స చేయించుకున్న జర్నలిస్ట్ వేణుగోపాల్ సతీమణి ఆరెంపుల గ్రామ విద్యాకమిటి చైర్మన్,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల. విజయను కార్పొరేటర్ బిజి క్లైమెంట్ పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, ధైర్యంగా వుండాలని తెలిపారు.పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు, యూనిటీ ఆఫ్ మాల అధ్యక్షులు మాట్లాడుతూ.. డా.స్వర్ణకుమారి మేడం ఎంతో క్లిష్టమైన సర్జరీ 3గంటల సమయం కేటాయించి సక్సెస్ చేశారని వారికి మా తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు అని, అలాగే వేణు కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# బాల్య దశలో చిన్నారులకు లక్ష్యం ఉండాలి





**- భాషతో పాటు, దేశం పై అభిమానం అలవార్చుకోవాలి.**
**- డాక్టర్ సురవరం పుష్పలత రెడ్డి**

**వికారాబాద్, మే 05, అక్షరం న్యూస్ :** ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధి దన్నారం గ్రామంలో యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేసిన సందర్బంగా విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్,,లాంగ్వేజ్ స్కిల్స్ పై అవగాహన కల్పించెందుకు డాక్టర్ సురవరం పుష్పలత రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులు ఏకాగ్రతతో కూడిన లక్ష్యం ఏర్పరచుకోవాలని, మానసిక ఆరోగ్యం ఉండాలి అంటే వ్యాయము, యోగ, ధ్యానము చేయాలన్నారు. గురుకులలలో ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణని ప్రతి ఒక్కరు



అలవర్చుకోవాలని, విద్యాదానం ఎంతో గొప్పదని బాల్యంలోనే మంచి స్నేహితులను కలిగి ఉండాలని మంచి చెడులపై బాల్యంలోనే బేరీజు వేసుకోవాలన్నారు.ముఖ్యంగా ఫోన్ లకు, సీరియల్లకు దూరంగా ఉండాలని సూచించారు, భాషతోపాటు, దేశాభిమానం అలవర్చుకోవాలని పిలుపునిచ్చాం. ఈ కార్యక్రమంలో బాలల మాసపత్రిక "మొలక" ఎడిటర్ శోభా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మాతృభాష మధురమైందని అమ్మ భాష పై మమకారంతో,విజ్ఞానంతో,పాటు వినోదం పెంపొందించుకోవాలన్నారు.నీతి నిజాయితీ,దేశభక్తి,లలిత కళలు చిన్నప్పటినుండి తల్లిదండ్రులు, గురువుల ద్వారా నేర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మే నెల మొలక బాలల మాసపత్రిక ఆవిష్కరించారుసమ్మర్ క్యాంపులో చెస్, క్యారం బోర్డు,,మైండ్ గేమ్ విద్యార్థుల ఆక్టివిటీస్ కార్యక్రమాలను తిలకించారు ఈ కార్యక్రమంలో మొలక ప్రత్యేక ప్రతినిధి,సోషల్ వర్కర్ వెంకట్, ఉపాధ్యాయులు వంశి రెడ్డి,

యజ్ఞ పౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం..

**- మారెళ్ళ మల్లికార్జున్ రావు, డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు..**

**ఖమ్మం/తల్లాడ మే 5 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గినేని గోపయ్య, యల్లంకి వెంకటేశ్వరరావు, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మల్లిడి రామయ్య, దొడ్డ వెంకటయ్య, తోట వెంకటేశ్వరరావు, అలవాల దావీదు, రెంటపల్లి మరియన్న, రాకేష్, నాగేశ్వరరావు, రామారావు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపునకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలి

**- మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర న్యూస్) మే 5 :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు అన్నారు. ఆదివారం రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప -గడపకు బొట్టు పెట్టె కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా మారుజోడు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు దక్కుతాయని అన్నారు. కడియం కావ్య గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుండి కడియం కావ్యకు అత్యధిక మెజార్టీటి అందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల సమన్వయ సభ్యుడు నామాల బుచ్చయ్య, గ్రామ ఇంచార్జీ పోకల శివుడు, గ్రామ అధ్యక్షుడు తూరుగొండ స్వామి, బూత్ అధ్యక్షుడు తుమ్మకుంట్ల మల్లారెడ్డి, తూరుగొండ చిరంజీవి, గ్రామ ముఖ్య నాయకులు జూలూరు వేణు, మంద యాదగిరి, నీల ఆగయ్య, కోట వెంకటయ్య, ముప్పిడి వెంకటయ్య, కడారి మణెమ్మ, మేకపోతుల స్వామినాద్, గ్రామంలోని మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

## గడ్డం వంశిని ఎంపిగా గెలిపించండి

**- విజ్జన్న యువసేన ఆధ్వర్యంలో పెద్దపల్లిలో ప్రచారం**
**- అల్లం వినోద్ రెడ్డి ప్రచారానికి విశేష స్పందన**




**పెద్దపల్లి టౌన్ మే 5 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి కోరారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

శాసనసభ్యులు విజ్జన్న ఆదేశాల మేరకు 30వ వార్డు ఇంచార్జ్ అంజద్ భాయ్ తో కలిసి విజ్జన యువసేన ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని 30 వార్డులో ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 గ్యారంటీ పథకాలను 30వ వార్డులోని ప్రజలకు ఇంటి ఇంటికి తిరుగుతూ వారికి వివరిస్తూ గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం వంశీకృష్ణని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడంజరిగింది. అల్లం వినోద్ రెడ్డి ప్రచారానికి విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. దశాబ్దాలుగా పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం గడ్డం వంశీ తాత వెంకటస్వామి, తండ్రి వివేక్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. గడ్డం వంశిని గెలిపించడం ద్వారా మరింత ప్రగతి సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు మీర్జా శంషీర్ బేగ్ మెహ్రాజ్ మొహమ్మద్ జహీద్ అలీ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాజు( చెర్రీ) బద్దం ప్రణీత్ అతీక్ షకీల్ షకీల్ సామి వసీం ఆశిక్ మజీద్ మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.